**పత్రికా ప్రకటన:**

**06.01.2025**

**మెట్రో రైల్ తో పాత నగరం దశ మారబోతోంది**

ప్రభావిత ఆస్తుల యజమానులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

**మొత్తం 41 మంది యజమానులకు రు. 20 కోట్ల నష్టపరిహారం చెల్లింపు**

**మెట్రో నిర్మాణానికి మనఃస్ఫూర్తిగా సహకరిస్తాం : ఎంపి అసదుద్దీన్ ఒవైసీ**

హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు కీలకమైన అడుగులు పడ్డాయి. ఎంజీబీఎస్ - చంద్రాయణ్ గుట్ట మార్గంలో ప్రభావిత 34 ఆస్తులకు సంబంధించిన 41 మంది యజమానులకు రు. 20 కోట్ల నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఈ రోజు చెల్లించింది. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపి శ్రీ అసదుద్దీన్ ఒవైసీ, హెచ్ఏఎంఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిసెట్టి పాల్గొన్నారు.

పాతనగరంలో మెట్రో రైల్ నిర్మాణం కోసం ఆస్తులు కోల్పోయిన వారికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సముచితమైన రీతిలో నష్టపరిహారాన్ని చెల్లిస్తున్నామని, ఈ ప్రక్రియలో ఎంపి అసదుద్దీన్ ఒవైసీ సూచనలను పరిగణలోకి తీసుకున్నామని మెట్రో ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. మొదటి దశ కన్నా మరిన్ని సౌకర్యాలతో రెండో దశ నిర్మాణం చేపట్టనున్నామని, దీనిలో పాతనగరం రూపురేఖలు మరనున్నాయని అన్నారు. ఎంపి సూచనల మేరకు మెట్రో స్టేషన్ల నుండి చార్మినార్, లాడ్ బజార్, సాలార్ జంగ్ మ్యూజియం వంటి పర్యాటక ప్రాంతాలకు స్కై వాక్, ఫుట్ పాత్ మొదలైన అధునాతన సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు. పాతనగరం ఇంకా అభివృద్ధి జరగాలని సీఎం గారి ఆకాంక్ష అని, అందుకు తగ్గట్టుగా మెట్రోను పాతనగర వాసులకు అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు.

మొత్తం రు.2,741 కోట్ల అంచనా వ్యయంతో ఏడున్నర కిలోమీటర్ల పాతనగరం మెట్రోను నాలుగేళ్లలో పూర్తి చేయాలన్న సీఎం గారి సంకల్పాన్ని నెరవేర్చడానికి సన్నద్ధం అయ్యామని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. నాంపల్లి లో అధునాతన మల్టీ లెవెల్ పార్కింగ్ ప్రాజెక్టు కూడా వచ్చే నెలలో

ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, ఇది కూడా పాతనగర అభివృద్ధికి ముఖద్వారం అవుతుందని ఆయన వెల్లడించారు.

ఎంపీ శ్రీ ఒవైసీ మాట్లాడుతూ ఎంతో కాలంగా ఓల్డ్ సిటీ వాసులు ఎదురు చూస్తున్న మెట్రో రైల్ ఇప్పుడు ఆచరణలోకి రావడం ప్రశంసనీయమని, ఇందుకు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలని అన్నారు. మెట్రో ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి చేస్తున్న కృషికి తాము సహకరిస్తామని స్పష్టం చేశారు. ప్రతిపాదిత మీరాలంమండీ, చార్మినార్ స్టేషన్ల వద్ద స్కై వాక్ లను నిర్మిస్తే పర్యాటక పరంగానే కాకుండా స్థానికులకు కూడా సౌలభ్యంగా ఉంటుందని ఆయన సూచించారు. నిర్వాసితులకు, రాబోయే మెట్రో స్టేషన్ల వద్ద వ్యాపారాలు పెట్టుకోడానికి తగు ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా మెట్రో ఎండీకి శ్రీ ఒవైసీ విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టర్ శ్రీ దురిసెట్టి అనుదీప్ మాట్లాడుతూ మెట్రో రైల్ ప్రాజెక్టు కోసం ముందుకు వచ్చిన నిర్వాసితులకు లాభదాయకమైన నష్టపరిహారాన్ని నిర్ణయించామని, దీనిని అందరు ఆహ్వానించారని అన్నారు. మొత్తం 1100 ఆస్తులకు సుమారు రు.1,000 కోట్ల నష్టపరిహారం చెల్లించనున్నామని, ఇందుకు స్థానికులు తమకు పూర్తిగా సహకరిస్తున్నారని జిల్లా కలెక్టర్ అన్నారు. మెట్రో రైల్ భూ సేకరణ విభాగం డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి కే.స్వర్ణలత కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

---0---

**Media Release**
**Jan 06, 2025**

## Metro Rail is going to transform the old city

Metro Rail MD NVS Reddy at the cheque distribution program for the affected property owners

**A total of 41 owners were paid Rs. 20 crore compensation**

**We will wholeheartedly cooperate in the construction of Metro: MP Asaduddin Owaisi**

Hyderabad Metro expansion in Old City has taken a crucial step. The Government of Telangana today paid Rs.20 crore compensation to 41 owners of 34 affected properties on the 7.5km MGBS - Chandrayan Gutta route. Hyderabad MP Mr Asaduddin Owaisi, HAML MD Mr NVS Reddy and Hyderabad District Collector Mr Anudeep Durisetti participated in the cheque distribution program.

HAML MD Mr NVS Reddy said that appropriate compensation is being paid to those who lose their properties for road widening and construction of the Metro Rail in the Old City as per the orders of CM Mr A. Revanth Reddy, and that the suggestions of MP Asaduddin Owaisi have been taken into consideration in this process.

He said that the second phase of the metro construction will be undertaken with more facilities than the first phase, with which the old city will be transformed. He said that as per the suggestion of the MP, modern facilities such as sky walks, foot paths etc., will be provided from the proposed metro stations to tourist areas like Charminar, Lad Bazaar, and Salar Jung Museum. He said that the CM's directive is

for the development of the old city and accordingly, metro is being made available to the residents of the old city.

Mr NVS Reddy said that we are ready to fulfill the CM's resolve to complete the seven and a half kilometer Old City Metro in four years at an estimated cost of Rs. 2,741 crore. He revealed that arrangements are also being made to start the advanced multi-level parking project with German Puzzle Technology in Nampally next month, which will also be the gateway to the development of Old City.

MP Mr Owaisi said that the Metro Rail, which the residents of Old City have been waiting for for a long time, is now being implemented and he is grateful to the Chief Minister for this. He made it clear that they will extend full coopertion with the efforts being made by Metro MD Mr NVS Reddy. He suggested that if sky walks are constructed at the proposed Salar Jung and Charminar metro stations to the monuments, it will not only be convenient for tourists but also for the locals. Mr Owaisi appealed to the Metro MD to give due priority to the affected land losers to set up businesses at the upcoming metro stations.

District Collector Shri Durisetti Anudeep said that a beneficial compensation has been decided for the displaced people who came forward for the Metro Rail project, which everyone has welcomed. A compensation of about Rs. 1,000 crore will be paid for a total of 1100 properties, and the locals are fully cooperating with them, the District Collector said. Deputy Collector of the Metro Rail Land Acquisition Department Smt. K. Swarnalatha also participated in the program.


GOVERNMENT OF TELANGANA
CHEQUES DISTRIBUTION TO LAND LOSERS
UNDER METRO RAIL PROJECT PHASE-II
JANUARY, 2025
Shri. A Revanth Reddy
Hon'ble Chief Minister
Shri. NVS Reddy, IRAS
Bhatti Vikramarka
Deputy Chief Minister
I&PR


CHEQUES DISTRIBUTION TO LAND LOSERS
UNDER METRO RAIL PROJECT PHASE-II
JANUARY, 2025
Revanth Reddy
I&PR


I&PR


CHEQUES
UNDER


Shri. A Revanth Reddy
Hon'ble Chief Minister
Shri. NVS Reddy, IRAS
Managing Director - HAML
I&PR


Chief Guest :
Shri. PONNAM PRABHAKAR
I&PR